## ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

* కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రిక కు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను
* బాన్సువాడ టౌన్, కామారెడ్డి టౌన్, కామారెడ్డి ఆర్సి, బిచ్కుంద, బీర్కూర్, తాడ్వాయి, లింగంపేట, నస్రుల్లాబాద్, మండలాలకు రిపోర్టర్లు కావలెను
* కనీస విద్యార్హత ఉంటే సరిపోతుంది. మిగతా వివరాలకు

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

96665 56646



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ కామారెడ్డి

గురువారం, డిసెంబర్ 11, 2025 | పేజీలు: 4






# ఉద్యోగులూ.. జర జాగ్రత్త..!

## ఆదమరిస్తే సస్పెన్షన్..!

- -ఉద్యోగులు ప్రచారంలో పాల్గొన్నా,మద్దతు తెలిపినా..?
- - ప్రత్యేక నిఘా ఉంచిన ఎన్నికల ఉన్నతాధికారులు..!
- -గతంలో పలువురిపై సస్పెన్షన్..!
- -వాట్సప్, ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్ట్రాగాం పోస్టుల పై కూడా నిఘా..!




**రామారెడ్డి డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి)**
స్థానిక ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైంది. ప్రభుత్వ ఉద్యోగులు జాగ్రత్తగా వ్యవహరించాల్సిన సమయమిది.ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నతాధికారులు పక్కాగా వ్యవహరిస్తున్నారు. ఎన్నికల సమయంలో మద్దతు తెలిపినా సస్పెన్షన్ వేటు పడనుంది.కేవలం తమ విధులకే పరిమితం కావాలి తప్ప ఏ అభ్యర్థి పక్షానికి కొమ్ముకాయొద్దని ఎన్నికల అధికారులు సూచిస్తున్నారు.నిరంతర నిఘాతోపాటు వాట్సప్, ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్ట్రాగాం పోస్టుల పైనా కన్ను వేసి ఆకాశం లేకపోలేదు.

**ఎన్నికల ప్రాంతానికి వెలుపల...!**

ప్రభుత్వ ఉద్యోగులు తమను ఎవరూ గమనించడం లేదనుకుని ఎవరి తో నైనా లేదా సముచిత పోటీ అభ్యర్థితో చనువుగా పాల్గొంటే వేటు పడినట్లే.నిరంతర నిఘా ఉంటున్న నేపథ్యంలో సంబంధిత పోటీ అభ్యర్థులు ఎన్నికల కంటే ఒక రోజు ముందు విందులు వినోదాలు అందించిన ఎడల, వెటు తప్పదు,అభ్యర్థులతో చనువుగా ఉండకపోవడమే ఉత్తమం. గతంలో ఎన్నికల కోడ్ అమలులోకి రాగానే కొన్ని శాఖల పై వేటు వేశారు. అప్పట్లో ఎన్నికల ప్రచారంలో చురుగ్గా పాల్గొనేవారు. ప్రస్తుతం దూరంగా ఉంటున్నారు.

-మిగతా 4లో..

# నేడు మొదటి విడత పోలింగ్

తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

2 లో



# కేంద్ర రైల్వే శాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే వెంకట రమణ రెడ్డి

జిల్లా కేంద్రంలో 3 ఆర్ఓబి (రోడ్ ఓవర్ బ్రిడ్జి), ఒక ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి

2 లో



# బీబీపేట మండలంలో దారుణ హత్య



-మిగతా 4లో..

బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి డిసెంబర్ 10 బీబీపేట మండల కేంద్రంలో గల రాంరెడ్డి పల్లె గ్రామంలో కోకొల్ల సత్తయ్య ను మంగళవారం రాత్రి 11.30. నిమిషాల సమయంలో బలమైన

# ఉద్యోగులూ...! జార జాగ్రత్త

అని విశ్వసనీయ సమాచారం. వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఫోన్లు చేసి, మద్దతు కోరినా దయచేసి తమను ఎన్నికల్లోకి లాగొద్దని అనడం ఉత్తమం.

**సెల్ ఫోన్లతో కష్టాలు..!**

ఎన్నికల నియమావళి రహస్య సమాచారాన్ని బయట వ్యక్తులకు తెలిపిన ఎడల, తప్పని తిప్పలు తప్పవు,స్మార్ట్ ఫోన్లలో అధునాతన ఫీచర్లు అందు బాటులో ఉన్నాయి. ఈ క్రమంలో ఉద్యోగులు ఫేస్‌బుక్, వాట్సాప్ గ్రూపుల్లో రాజకీయ పార్టీలకు అనుకూలంగా లేదా ప్రతికూలంగా పోస్టులు పంపితే ఎన్నికల సంఘం చర్యలు తీసుకోనుంది. తొలుత విధుల నుంచి తొలగించాకే మరో ఆలోచన ఉంటుంది.

**ఉద్యోగులు ఆదమరిస్తే..?**

కొందరు ఉద్యోగులు తెలిసిన అభ్యర్థి కొరకు అనుకూలంగా వ్యవహరిస్తే అంతే, అదేవిధంగా తెలిసిన అభ్యర్థి కదా అని చనువుగా ప్రవర్తిస్తే వేటు పడ్డట్టే..? అభ్యర్థులు అధికారులకు ఎన్నికల కంటే ఒక రోజు ముందు విందులు వినోదాలు అందించిన యెడల వాటిని స్వీకరించిన ఆ అధికారులకు తప్పని తిప్పలు చెప్పనక్కరలేదు,

**వీళ్లు జార జాగ్రత్త..!**

ఎన్నికల నియమ నిబంధనల మేరకు ఎన్నికలు జరుగుతున్న ప్రాంతంలో ఔట్సోర్స్, గ్రామపంచాయతీ సిబ్బంది, కాంట్రాక్ట్,ఆశ వర్కర్స్, వైద్య సిబ్బంది, పోలీస్ సిబ్బంది, లాంటివారు. ఓటర్లలో తమకు సంబంధించిన అభ్యర్థులకు మద్దతు గా సైలెన్స్ గా ప్రచారం చేసిన, లేదా ఓటర్లు మధ్య పెట్టే విధంగా ప్రవర్తించిన, వీరికి వెయ్యండి ఓటు వారికి వెయ్యండి ఓటు అంటూ అనవసరంగా లో లోపల ప్రచారం చేసినట్లయితే వారిపై వేటు పడినట్లే ముఖ్యంగా అధికారులు ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని ఎలక్షన్లు ముగిసే వరకు ఎలాంటి ప్రలోభాలకు లోనవకుంట ఉండడం ఉత్తమం.

## కేంద్ర రైల్వే శాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే వెంకట రమణ రెడ్డి

**కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 10. (ప్రజాజ్యోతి)**

జిల్లా కేంద్రంలో 3 ఆర్‌ఓబి (రోడ్ ఓవర్ బ్రిడ్జి), ఒక ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను దేశ రాజధాని డిల్లీ లో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.
ఈ సందర్భంగా కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా కేంద్రంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ దృష్టిలో పెట్టుకొని

1) స్నేహపురి కాలనీ నుండి కలెక్టర్ ఆఫీస్ రోడ్ వరకు రైల్వే లైన్ మీదుగా ఒక (ఆర్‌ఓబి ) రోడ్ ఓవర్ బ్రిడ్జి

2) వికాస్ నగర్ కాలని నుండి ఇస్లాంపూర వరకు రైల్వే లైన్ మీదుగా ఒక (ఆర్‌ఓబి) రోడ్ ఓవర్ బ్రిడ్జి

3) పాత రాజంపేట రైల్వే గేట్ వద్ద రోడ్ ఓవర్ బ్రిడ్జి

4) ప్రియ టాకీస్ రోడ్డు నుండి ఇందిరా చౌక్ వరకు రైల్వే స్టేషన్ మీదుగా ఫుట్ ఓవర్ బ్రిడ్జి పాదచారులు నడుచుకుంటూ వెళ్ళడానికి

నిర్మాణం కొరకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ని కలవడం జరిగిందని అన్నారు. కేంద్ర మంత్రి కూడా బ్రిడ్జి ల నిర్మాణానికి నిధుల మంజూరు కు సానుకూలంగా స్పందించారని అన్నారు.
త్వరలో రైల్వే అధికారులు స్థల పరిశీలన చేయాలని కేంద్ర మంత్రి ఆదేశించారు అని తెలిపారు.

# నేడు మొదటి విడత పోలింగ్

**కామారెడ్డి రూరల్ డిసెంబర్ 10 ప్రజా జ్యోతి**

కామారెడ్డి, రామారెడ్డి, మాచారెడ్డి, దోమకొండ, బీబీపేట్, భిక్నూర్, రాజంపేట్, సదాశివనగర్, తాడ్వాయి, పాల్వంచ మండలాల్లో జరగనున్న నేపథ్యంలో పోలీసులు విస్తృత బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగింది. అంతటా పోలింగ్ ప్రక్రియ ఎలాంటి అంతరాయం లేకుండా శాంతియుత వాతావరణంలో సాగేందుకు అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకోవడంతో పాటు జిల్లా ఎస్పి పర్యవేక్షస్తున్నారు.
ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ కామారెడ్డి, రాజంపేట మండలంలోని పోలింగ్ బూతులను స్వయంగా పర్యవేక్షించారు. చిన్న మల్లారెడ్డి మరియు రాజంపేట పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ గారు, అక్కడ విధుల్లో ఉన్న సీఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బందితో మాట్లాడి ఏర్పాట్లను మరియు తీసుకోవాల్సిన చర్యలను చర్చించి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ఎస్పీ అధికారులకు సూచిస్తూ, పోలింగ్ కేంద్రాల వద్ద అనుచిత కార్యకలాపాలు, గుంపులుగా తిరగడం, బెదిరింపులు లేదా ప్రలోభాలకు ఎట్టి పరిస్థితిలో తావు లేకుండా అవసరమగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సున్నితమైన మరియు అధిక ప్రాధాన్యత కలిగిన పోలింగ్ కేంద్రాల్లో అదనపు సిబ్బంది నియమించబడినది అని అందరు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. అదేవిధంగా పోలింగ్ కేంద్రాల పరిధిలో అమల్లో ఉన్న 163 బి ఎన్ ఎస్ ఎస్ నిబంధనలను మరియు 100



మీటర్స్ లైన్ నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని తెలిపారు.ప్రజలు పూర్తిగా నమ్మకంగా, భయభ్రాంతులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలియజేస్తూ "ఎన్నికల నియమావళిని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవు అని ఎస్పీ శ్రీ యం.రాజేష్ చంద్ర ఐపీఎస్ తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఏఎస్పి బి చైతన్య రెడ్డి కామారెడ్డి ఎల్లారెడ్డి డి.ఎస్.పి శ్రీనివాస్ రావు గారు ఎస్ఐలు పాల్గొన్నారు.



## నల్ల హనుమంత్ రెడ్డి స్వగృహంలో స్వాములకు బిక్ష

**ధర్పల్లి: డిసెంబర్ /10 (ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో మాజీ ఎంపీపి నల్ల సారిక, హనుమంత్ రెడ్డి తన స్వగృహం లో 20 మంది అయ్యప్ప స్వాములకు బిక్ష ఏర్పాటు చేశారు సుమారు 20 మంది అయ్యప్ప స్వాములు వారి ఆహ్వానం మేరకు వచ్చి ప్రసాదమ్ తాంబూలం తీసుకుని హనుమంత్ రెడ్డి దంపతులను వారి కుటుంబ సభ్యులను అన్నదాత సుఖీభవ అని దీవించారు

### బీబీపేట మండలంలో

## దారుణ హత్య

ఆయుధం లేదా దొడ్డు కర్రతో తల మరియు ముఖంపై కొట్టి హత్య చేశాడు. అని మృతుడి భార్య తెలిపారు. గత కొన్ని సంవత్సరంల నుండి కోకోల్ల సత్తయ్యకు మరియు అదే గ్రామానికి చెందిన కళ్ళ లచ్చయ్య, కళ్ళ దేవయ్యకు మధ్య వారి వ్యవసాయ భూమి దగ్గర త్రోవ విషయంలో గొడవలు జరుగుతున్నాయని మృతుడి భార్య తెలిపింది. కావున మా భర్త అయిన గోకుల సత్యం వీరే కళలచ్చయ్య కల్ల దేవయ్య ఇద్దరూ కలిసి చంపినారని అనుమానం వ్యక్తపరుస్తూ మృతుడి భార్య ఫిర్యాదు చేశారు. బిబిపేట ఎస్సై కొండా విజయ్ కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి శవాన్ని పంపించారు.

## బోధన్ రెవెన్యూ డివిజన్లో పంచాయతి ఎన్నికల నేపథ్యంలో భారీ బందోబస్త ఏర్పాట్లు

### పోలీస్ కమీషనర్ వెల్లడి





**నిజామాబాద్ రూరల్ డిసెంబర్, 10 (ప్రజా జ్యోతి)**

బోధన్ రెవెన్యూ డివిజన్లో 11 వ తేదీన గ్రామ పంచాయతి ఎన్నికల సందర్భంగా ఎన్నికలు నజావుగా జరిగేందుకు అన్ని విధాలుగా పకడ్బందీగా భారీ బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగిందని పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. ప్రజలందరూ ప్రశాంతంగా తమ ఓటు హక్కునువినియోగించుకోవాలని చట్టాన్ని అతిక్రమించేవారిపై కఠినంగా వ్యవహరిస్తామని, ముఖ్యంగా గొడవలు సృష్టించే వ్యక్తులపై తమ దృష్టి ఉన్నదని. ప్రజలు పోలీసు శాఖ పట్ల ఎంతో స్నేహ భావంతో నమ్మకంతో ఉంటారని, ఎవ్వరికైనా శాంతిభద్రతలకు సమస్య ఏర్పడితే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 కు ఫోన్ చేయాలని ప్రజలకు సూచించారు. ఎన్నికల సందర్భంగా అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైనా నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎవ్వరయిన శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రజలు ఎల్లప్పుడు పోలీస్ వారికి సహకరించగలరని తెలియజేశారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో
ఎన్నికల సందర్భంగా భారీ బందోబస్తు1384 మంది సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.
అదనపు డీ.సీ.పీలు : 02 ,
ఏ.సీ.పీలు : 05,
సర్కిల్ ఇన్స్పెక్టర్స్ లు/రిజర్వ్ ఇన్స్పెక్టర్లు : 17,
సబ్ ఇన్స్పెక్టర్లు/ ఆర్.ఎస్.ఐలు : 71,
ఏ.ఎస్.ఐలు / ఏ.ఆర్.ఎస్.ఐ లు : 74,హెడ్ కానిస్టేబుళ్లు : 192,కానిస్టేబుళ్లు / మహిళా, కానిస్టేబుళ్లు :789
హోంగార్డులు / మహిళా హోంగార్డులు: 233



# ఎన్నికలు శాంతియుతంగా జరగాలి

### చట్టపరమైన నిబంధనలు పాటించాలి
### గాంధారి ఎస్.ఐ ఆంజనేయులు

**గాంధారి డిసెంబర్ 10 (ప్రజాజ్యోతి)**

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో శాంతి%-%భద్రతలను కాపాడేందుకు ప్రతి ఓటరు, ప్రతి అభ్యర్థి చట్టాన్ని గౌరవించాలని గాంధారి ఎస్.ఐ ఆంజనేయులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికలు ప్రజాస్వామ్య వేడుక అని, అందరూ శాంతియుత వాతావరణం నెలకొల్పే బాధ్యత వహించాలని ఆయన సూచించారు.ఎన్నికల సమయంలో అనవసర గొడవలు, రగడలు, గుంపులుగా తిరగడం, మద్యం సేవించి అల్లర్లు చేయడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. ఓటు కొనుగోలు%-%అమ్మకం వంటి చర్యలు తీవ్రమైన నేరమని, ఎక్కడైనా ఇలాంటి ఘటనలు జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్.ఐ ఆంజనేయులు తెలిపారు.సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం, రెచ్చగొట్టే పోస్టులు, పుకార్లు, తప్పుడు వీడియోలు పంపితే ఐటీ చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏదైనా అత్యవసర పరిస్థితి వచ్చినప్పుడు వెంటనే 100, 8712666228, 8712686165 నంబర్లకు కాల్ చేయాలని సూచించారు.అభ్యర్థులు మరియు ప్రచార బృందాలు అనుమతుల పరిధిలోనే ప్రచారం చేయాలని, రాత్రి అర్ధరాత్రి తర్వాత సౌండ్ సిస్టమ్స్‌తో ప్రచారం నిషేధమని గుర్తుచేశారు. ఓటర్లపై ఒత్తిడి చేయడం, బెదిరించడం, బహుమతులు లేదా డబ్బు ఇచ్చి ఆకర్షించడం ఎన్నికల నిబంధనలకు విరుద్ధమని, ఇలాంటి చర్యలు అభ్యర్థిత్వ రద్దుకూ దారితీసే అవకాశముందని తెలిపారు.పోలింగ్ కేంద్రాల వద్ద గుంపులు ఏర్పరచడం, వాతావరణాన్ని ఉద్రిక్తం చేయడం నేరమని హెచ్చరించారు. యువత రాజకీయ ప్రలోభాలకు లోనుకాకుండా శాంతియుత వాతావరణాన్ని కాపాడడంలో ముందుండాలని ఎస్.ఐ ఆంజనేయులు పిలుపునిచ్చారు. అలాగే, ఇప్పటికే బైండ్‌ఓవర్ ఉన్నవారు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ఎన్నికల సమయంలో ?50,000 పైగా నగదు తీసుకెళ్లేవారు ఆ నగదుకు సంబంధించిన పత్రాలు వెంట ఉంచాలని, లేకపోతే నియమాల ప్రకారం నగదు సీజ్ చేయబడుతుందని తెలియజేశారు.“ఎన్నికలు ప్రజల కోసం. శాంతి%-%భద్రతలను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. తప్పు జరిగినా భయపడకుండా వెంటనే పోలీసులకు తెలియజేయండి” అని గాంధారి ఎస్.ఐ ఆంజనేయులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# ఉద్యోగాల లేమితో రాజకీయాలవైపు మళ్లుతున్న యువత

### డిగ్రీలు పట్టుకున్న యువ నాయకుల రద్దీ
### సర్పంచ్, వార్డు సభ్యుల బరిలో కొత్త తరంగం

**రాజంపేట డిసెంబర్ 10 (ప్రజాజ్యోతి)**

ఉన్నత విద్యలు పూర్తి చేసిన వేలాది మంది యువకులు ఉద్యోగాలు రాక నిరాశకు గురవుతున్న సమయంలో, పంచాయతీ ఎన్నికలు వారికి కొత్త దారిగా మారాయి. రాజంపేట మండలంతో సహా అనేక గ్రామాల్లో డిగ్రీ, పీజీ, టెక్నికల్ కోర్సులు పూర్తి చేసిన యువత పెద్ద ఎత్తున సర్పంచ్, వార్డు సభ్యుల బరిలోకి దిగుతున్నారు. తమ గ్రామానికి సేవ చేయాలనే ఆశయంతో పాటు, కెరీర్‌కు స్థిరమైన దారిని రాజకీయాల ద్వారా కనుగొనాలనే లక్ష్యంతో యువత రాజకీయ రంగాన్ని కొత్తగా అర్థం చేసుకుంటున్నారు. రాజకీయాల్లోకి యువత ప్రవాహం పెరుగుతోంది..!

గ్రామాల్లో కనిపించే ప్రచారం, రోడ్డు షోలు, ఇంటింటి పర్యటనల్లో ఇప్పుడు కొత్త ముఖాలు ఎక్కువైపోయాయి. డిగ్రీలు పట్టుకున్న యువ నాయకులు సోషల్ మీడియా ప్రచారం నుండి గ్రామస్థాయి సమస్యల పరిష్కారం వరకూ తమదైన శైలిలో ప్రజలకు చేరువ అవుతున్నారు. యువతలో రాజకీయాల పట్ల ఆసక్తి పెరిగినట్టు స్థానిక పెద్దలు కూడా అభిప్రాయపడుతున్నారు. ఉద్యోగాల కష్టాలు %-% రాజకీయాలను కెరీర్‌గా చూస్తున్న యువత

ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో పెరుగుతున్న పోటీ, ఉద్యోగాల తగ్గుదల కారణంగా చదువుకున్న యువత మంచి భవిష్యత్తు కోసం పంచాయతీ రాజకీయాలను వేదికగా ఎంచుకుంటున్నారు. చాలా మంది యువ అభ్యర్థులు గ్రామ అభివృద్ధిని తమ ప్రధాన లక్ష్యంగా ప్రకటిస్తూ, అవినీతి రహిత పాలన అందిస్తామని హామీలు ఇస్తున్నారు. ఈ ధోరణిని గ్రామీణ ప్రజలు కూడా స్వాగతిస్తున్నారు. యువ నాయకుల ప్రచారం ఆకర్షణగా%

%సాంప్రదాయ ప్రచార పద్ధతులతో పాటు ఆధునికత కలగలిపి యువ నాయకులు ప్రచారం చేస్తున్నారు. మోటార్ బైక్ ర్యాలీలు, డిజిటల్ ఫ్లెక్సీలు,



సోషల్ మీడియా వీడియోలు, డోర్-టు-డోర్ క్యాంపెయిన్ ు ఇలా ప్రతీ గ్రామంలో ఎన్నికల వేడి మరింత పెరిగింది. పాత తరానికి భిన్నంగా, యువ నాయకులు సమస్యలను విశ్లేషించి స్మార్ట్ సొల్యూషన్లు చూపిస్తున్నారు. సర్పంచ్, వార్డు సభ్యుల పోటీలో యువత దూకుడు

ఈసారి పంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థుల జాబితాలో యువత శాతం గణనీయంగా పెరిగింది. పాత నాయకత్వానికి ప్రత్యామ్నాయంగా కొత్త నాయకత్వాన్ని కోరుతున్న ప్రజలు కూడా యువ అభ్యర్థులకు అవకాశాలు ఇవ్వాలని భావిస్తున్నారు. ‘నువ్వా%-%నేనా’ అన్నట్టు యువ అభ్యర్థుల మధ్య పోటీ రసవత్తరంగా మారింది. గ్రామాభివృద్ధికి యువతే శక్తి

యువత రాజకీయాల్లోకి రావడం సమాజానికి మంచి మార్పులకు దారితీస్తుందని పెద్దలు అభిప్రాయపడుతున్నారు. సాంకేతిక పరిజ్ఞానం, విద్య, కొత్త ఆలోచనలను గ్రామ పాలనలోకి తీసుకురాగలిగేది యువతేనని గ్రామస్థులు నమ్ముతున్నారు.

# మద్యం డబ్బులు అడగద్దు: ఎన్ఆర్ఐ మైత్రి

**- గ్రామ సేవ కొరకై ఎన్ఆర్ఐ జీవితాన్ని వదులుకున్న**
**- అవినీతి విసిగిపోయి ఉన్నా, ఆశయ సాధనలో తోడు ఉండండి**

**భిక్కనూరు,డిసెంబర్ 10 (ప్రజాజ్యోతి)**

భిక్కనూరు పట్టణ అభివృద్ధి కొరకై ఎన్ఆర్ఐ జీవితాన్ని వదులుకొని గ్రామ అభివృద్ధిలో భాగమవ్వాలన్న ఆశయ సాధన తో సర్పంచ్ బరిలో ఉన్నానని, ఎన్నో ఏళ్లుగా అవినీతితో కూడిన రాజకీయాలు చూసి విసిగిపోయి నిస్వార్థమైన ఆలోచనలతో ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని, కానీ,కొంతమంది మద్యం, డబ్బులు కావాలని ఇంటికి రావడం చాలా బాధగా ఉందని, ఓటు అంటే నోటు అనే విధానంని అలవాటు చేసిన నాయకుల వల్ల విద్యావంతులైన వారు ఎన్నికల్లో డబ్బు ఖర్చు చేసే అంత స్తోమత లేక స్వార్థపరుల చేతుల్లోకి అధికారం వెళ్లిపోవడం దీనికి నిదర్శనం అని ఆమె అసహనం వ్యక్తం చేశారు. అందుకోసం ఇంటి ముందు ఒక బోర్డు ఏర్పాటు చేసి డబ్బులు, ముందు కోసం మా ఇంటికి రావద్దు పైసలు పంచము, మందు తాపము, ఓట్లను కొనము అనే ఒక బోర్డును పెట్టి తనదైన ప్రత్యేకతను చాటుకుంది.




## ఎన్నికల సామాగ్రి పంపిణీ

### - ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా



**రామారెడ్డి డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి)**

జిల్లా పరిషత్ ముఖ్య కార్యాలయ నిర్వహణ అధికారి చందర్ నాయక్ గ్రామపంచాయతీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను పరిశీలించడం జరిగింది . మరియు రిటర్నింగ్ అధికారులకు రీసనింగ్ అధికారులకు అదనపు పోలింగ్ అధికారులకు ఎన్నికల ప్రత్యేక సంబంధించిన పలు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్పెషల్ అధికారి చందర్ నాయక్, ఎంపీడీవో నాగేశ్వర్, ఎంఈఓ ఆనంద్ రావు, తాసిల్దార్ ఉమలత, ఆర్ రవికాంత్, బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు

## నేడు జిల్లాలో సర్పంచ్ వార్డు మెంబర్ల ఎన్నికలు ఓటింగ్ ప్రారంభం

**కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 10. (ప్రజాజ్యోతి)**



గ్రామ పంచాయితి ఎన్నికలు 2025 సందర్భంగా మొదటి విడత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు నేడు ఉదయం 7.00 నుండి మధ్యాహ్నం 1.00 వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## వృద్ధురాలికి సకాలంలో ఓ నెగిటివ్ రక్తాన్ని అందజేసిన రాజు

**- రక్తదానం చేసే వారికి గుండె సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం తక్కువ**
**-ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు**

**కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 10. (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో ఆపరేషన్ నిమిత్తమై ఫకీర్ షేక్ బీ (79) వృద్ధారాలికి ఓ నెగిటివ్ రక్తం అవసరం కావడంతో మాచారెడ్డి మండలం లచ్చపేట గ్రామానికి చెందిన రాజు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి సకాలంలో రక్తాన్ని అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రక్తదానం చేసే వారికి గుండె సంబంధిత వ్యాధులు,కొలస్ట్రాల్, క్యాన్సర్ వంటి వ్యాధులు రావడం జరగదని ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్వేల ప్రకారం వెల్లడి కావడం జరిగిందని అన్నారు. అపోహలు విడనాడి రక్తదానం చేయడానికి ముందుకు రావాలని అన్నారు.11వ సారి రక్తదానం చేసిన రాజు కు అభినందనలు తెలియజేశారు.



# సిరికొండలో బీజేపీ శక్తి ప్రదర్శన



## సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో మహిళల ర్యాలీ
## అభివృద్ధి హామీలతో గంగాధర్ జోష్!

**నిజామాబాద్ రూరల్ డిసెంబర్, 10 (ప్రజా జ్యోతి)**

సిరికొండ మండల కేంద్రం బుధవారం రాజకీయ వేడికట్టింది. బీజేపీ ఆధ్వర్యంలో మహిళలతో భారీ ర్యాలీనిర్వహించడంతో ఊరంతా సందడి వాతావరణం నెలకొంది. డప్పులు, జేజేలు, నినాదాలతో ర్యాలీ తీగలపై తరలినట్లు సాగింది. ముఖ్య అతిథిగా జిల్లా బీజేపీ అధ్యక్షుడు దినేష్ కులచారి హాజరై ప్రచారానికి మరింత ఊపు చేకూర్చారు.

"ఫుట్ బాల్ గుర్తుకు ఓటేస్తే గ్రామం మారుతుంది!" %–

%సర్పంచ్ అభ్యర్థి చిదురు గంగాధర్ తన ప్రసంగంతో సభలోని మహిళలు, యువతలో జోష్ నింపారు. గ్రామ సమస్యలపై దూకుడు హామీలతో అందరి దృష్టిని ఆకర్షించారు."ఫుట్ బాల్ గుర్తుకు ఓటేస్తే సంవత్సరానికి రెండుసార్లు కోతులను పట్టిస్తా. కోతుల సమస్య శాశ్వతంగా తగ్గేలా ఇప్పటికే బాండ్ పేపర్‌పై ఒప్పందాలు చేసుకున్నాం" అని గంగాధర్ చెప్పడంతో ప్రజల్లో చప్పట్ల వర్షం కురిసింది.అదే కాకుండా గ్రామ ప్రజలు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న బైపాస్ రోడ్డులోని 33 కెవీ కరెంటు తీగల సమస్యను ప్రస్తావిస్తూ, "ఎంపీతో మాట్లాడి ఆ తీగలన్నీ తొలగింపజేస్తా" అని హామీ ఇచ్చారు.5 రూపాయలకు 20 లీటర్ల ప్యూర్ ఫిల్టర్ నీళ్లు

గ్రామ నీటి సమస్యను పరిష్కరించడానికి పెద్ద అడుగు వేస్తానని ప్రకటిస్తూ, "ఐదు రూపాయలకే 20 లీటర్ల శుద్ధి చేసిన ఫిల్టర్ నీళ్లు అందిస్తాం. ప్రతి కాలనీకి ప్రతిరోజూ తాగునీరు అందేలా చర్యలు తీసుకుంటా" అని తెలిపారు.గ్రామంలో సమగ్ర అభివృద్ధి %–% రోడ్లు, లైట్లు, బోర్లు, పేదల ఇళ్ల హామీ

గంగాధర్ చేసిన ప్రధాన హామీలు:కాంపౌండ్ వాల్‌లు, స్ట్రీట్ లైట్ల ఏర్పాటు

ప్రతి నెలా రోడ్ల పరిశీలన %–% గుంతలు లేకుండా గ్రామం తీర్చిదిద్దడంకొత్త రోడ్లు %–% పాత రోడ్ల మరమ్మత్తుపాత బోర్ల రిపేర్ %–% అవసరమైతే



కొత్త బోర్లుపేదల ఇళ్లను అసలైన లబ్ధిదారులకు అందించేలా పారదర్శక వ్యవస్థప్రతి సంవత్సరం కోతులను పట్టివేత కార్యక్రమం సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహణ.

**వ్యవసాయ పొలాల్లోకి కోతుల దాడులు తగ్గించే చర్యలు**

"నేను మీ మనిషిని% మీతోనే ఉంటూ సేవ చేయడానికి అవకాశంఇవ్వండి. మీ ఒక్క ఓటు నా శక్తి కాదు, మీ గ్రామ అభివృద్ధికి నేరుగా పెట్టుబడి" అని గంగాధర్ విజ్ఞప్తి చేశారు.జిల్లా బీజేపీ అధ్యక్షుడు దినేష్ గూడాచారి ఘాటు వ్యాఖ్యలుదినేష్ కుల చారి ప్రసంగంలో ప్రభుత్వంపై మండిపడ్డారు.

"పంట పొలాలు కొట్టుకుపోయిన రైతులకు ఇప్పటికీ సరైన సహాయం లేదు. కొండూరు బ్రిడ్జి వరదలకు కొట్టుకుపోయి సంవత్సరాలు గడిచినా బ్రిడ్జి నిర్మాణం లేదు. మొరంపోసి నడిపించడమే ఏదైనా అభివృద్ధా?" అని ప్రశ్నించారు."ఇలాంటి పనులు చేయని నాయకులను గెలిపిస్తే గ్రామం ఎప్పటికీ అభివృద్ధి చెందదు. బీజేపీ అభ్యర్థి గంగాధర్ గెలిస్తేనే గ్రామం మారుతుంది" అని స్పష్టం చేశారు.అలాగే మహిళలకు 4.వేలు పింఛన్ ఇప్పిస్తామని చెప్పి ఇప్పటికీ మాట నెరవేర్చని ప్రభుత్వాన్ని తప్పుబట్టారు.

"గ్రామ పంచాయతీలకు డబ్బులు పంపేది కేంద్రం%ొ% కానీ ఉపయోగించేది ఎవరు?"దినేష్ మాట్లాడుతూ,"మురికినీరు, కాలువలు, స్మశానాల అభివృద్ధి. కానీ వాటిని సరిగ్గా వినియోగించే సర్పంచ్ ఉంటేనే గ్రామం అభివృద్ధి చెందుతుంది" అని గుర్తు చేశారు.అంతేకాక,"ప్రతి ఒక్కరు చిదురు గంగాధర్‌కు ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి. గ్రామం కోసం ఇది కీలక ఎన్నిక" అని మహిళలను, ఓటర్లను కోరారు.మహిళల పాల్గొనడం భారీగాబీజేపీ శిబిరంలో జోష్ పెరిగింది. రెండువైపులా మద్దతు నినాదాలు, బీజేపీ శోభాయాత్రలో మహిళల భారీ హాజరు చూస్తే ఎన్నికల రంగంలో బీజేపీ పట్టు బలపడుతోందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. గ్రామంలో ఎన్నికల వాతావరణం రోజురోజుకు మరింత రగిలిపోతోంది.

# చద్మల్ లో విషాదం
# గ్యాస్ సిలిండర్ పేలుడు గుడిసె దగ్ధం

**గాంధారి డిసెంబర్ 10(ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని చద్మల్ కు చెందిన మరాటి రోజా ఇంట్లో గ్యాస్ సిలిండర్ పేలడంతో భారీ అగ్ని ప్రమాదం బుధవారం సంభవించినట్టు రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రదీప్ తెలిపారు. ఇల్లు నెం. 1-62/1 వద్ద జరిగిన ఈ ఘటనలో గుడిసె పూర్తిగా కాలిపోయింది.రెవెన్యూ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ "బాధితురాలు రోజా సర్పంచ్ ఎన్నికల ప్రచారార్థం గాంధారి మండలానికి వెళ్లిన సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ఆ గుడిసెలో రెండు కుటుంబాలు నివసిస్తున్నాయి" అని తెలిపారు.మరాటి రోజా %–% నష్టం వివరాలు నగదు రూ- 3,00,000,బంగారం -1.5 గ్రాముల కమ్మలు,వెండి -25 తులాలు,బట్టలు, సర్టిఫికెట్లు, పింఛన్ పేపర్లు,పాన్ కార్డు, ఆధార్ కార్డు,వంట సామగ్రి, టైలర్ మిషన్,బ్యాంకు పాస్‌బుక్స్,మరాటి రోజా తల్లిదండ్రుల నష్టం ఆ సమయంలో అదే ఇంట్లో ఉన్న తల్లిదండ్రులు మరాటి పోచవ్వ (60), బాలయ్య (65) లు కూడా భారీ నష్టం చవిచూశారు.నగదు రూ -4,00,000,వెండి - 40 తులాలు ఇవన్నీ పూర్తిగా దగ్ధమయ్యాయి.బాధితులు ఎస్.సి %–% మల బీపీల్ కుటుంబానికి చెందినవారని, అదృష్టవశాత్తూ ప్రాణ నష్టం గానీ, పశువుల నష్టం గానీ జరగలేదని రేవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రదీప్ వెల్లడించారు.



# నారుమడికి నీళ్లు పట్టేందుకు వెళ్లి రైతు మృతి

**నాగిరెడ్డిపేట్,డిసెంబర్10(ప్రజాజ్యోతి):**



నారుమడికి నీళ్లు పట్టేందుకు వెళ్లి విద్యుత్ షాక్ తగిలి రైతు మృతి చెందిన సంఘటన నాగిరెడ్డిపేట్ మండలంలోని లింగంపల్లి కలాన్ గ్రామంలో చోటుచేసుకుంది.స్టేషన్ హౌస్ ఆఫీసర్ మనోహర్ రావు తెలిపిన వివరాల ప్రకారం లింగంపల్లి కలాన్ గ్రామానికి చెందిన అల్లాపురం లింగయ్య(59) తన వ్యవసాయ భూమిలో వరి నారుమడికి నీరు పారించేందుకు వెళ్లగా,పందుల రక్షణకై నారుమడి చుట్టూ ఏర్పాటుచేసుకున్న జియో వైర్ కు ప్రమాదవశాత్తు కరంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు.స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు.మృతుడికి భార్య,కుమారుడు ఉన్నారు. భార్య లస్మవ్వ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్టున్నట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ తెలిపారు.

# బ్రాహ్మణపల్లి లో పంటల తనిఖీ

- గుర్జల్ లో కోనుగొలు కేంద్రం పరిశీలన



**గాంధారి డిసెంబర్ 10 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని బ్రహ్మణపల్లి గ్రామంలో  బుధవారం జొన్న పంట పొలాలను పరిశీలించిన మండల వ్యవసాయాధికారి రాజాలింగం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు పంట నీటి నిర్వహణపై కీలక సూచనలు ఇచ్చారు. అలాగే తెగుళ్లు, వ్యాధుల నివారణకు వెంటనే అమలు చేయాల్సిన వ్యవసాయ పద్ధతులపై రైతులకు మార్గనిర్దేశం చేశారు.తదుపరి గుర్జల్ గ్రామం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన ఆయన, ఏఈఓతో కలిసి ఫాక్ ఎఫ్ ఏ క్యూ పారామితులు, తేమ శాతం, నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. అధికారులు రైతులకు న్యాయమైన కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# అక్రమ మద్యం పట్టివేత




**నాగిరెడ్డిపేట్,డిసెంబర్10(ప్రజాజ్యోతి):**

స్థానిక ఎన్నికల సందర్భంగా నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో బుధవారం ఫ్లయింగ్ స్కాడ్ బృందం షిఫ్ట్-2 ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా కారులో తరలిస్తున్నఅక్రమ మద్యంను పట్టుకున్నట్లు ఫ్లయింగ్ స్కాడ్ బృందం సభ్యులు తెలిపారు.శెట్పల్లి సంగారెడ్డి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి కారులో మండల కేంద్రం నుంచి 8 కాటన్ల మద్యంను సుమారు రూ.15,600/- తీసుకెళుతుండగా మండల కేంద్రంలో ఢిల్లీ స్వీట్ హౌమ్ దగ్గర పట్టుకొని నాగిరెడ్డిపేట పోలీస్ స్టేషన్ కు తరలించి,సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ మనోహర్ తెలిపారు.

## హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయ వార్షికోత్సవం

**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి డిసెంబర్ 10**

బీబీపేట మండల కేంద్రంలో గల హరిహర పుత్ర శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం ఎనిమిదో వార్షికోత్సవ సందర్భంగాబుధవారం రోజున  మీదుగా ఉదయం 5.00 గంటలకు పుణ్యాహవాచనం, ఆలయ శుద్ధి, వాస్తు బలి,6.00 గంటలకు గణపతి హోమం, 8.00. గంటలకు గంటలకు బింబ శుద్ధి కలశం 12.00. గంటలకు ప్రసాద వితరణ సాయంత్రం 7.00 గంటలకు ధ్వజారోహణం, ఉత్తర పూజ, శ్రీ బలి అనంతరం భజన కాలక్షేపం మరియు హరివరాసనం కార్యక్రమాలు గురు స్వామి ఉన్ని కృష్ణన్ నంబూద్రి చేతుల మీదుగా చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అయ్యప్ప మాల ధారణ స్వాములు, అయ్యప్ప భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

